# GITAM DEEMED TO BE UNIVERSITY
## VISAKHAPATNAM

## THE NON AMERICAN BOOK RELEASED

The Non American book written by GITAM alumni and NRI Jani Nemana released her on Thursday at GITAM Deemed to be University in the presence of GITAM Chancellor Prof.K.Ramakrishna Rao, GITAM President Dr.MVVSMurthi, Vice-President Prof.M.Gangadhra Rao, Vice-Chancellor Prof.MSPrasada Rao and Visakhapatnam MLA V.Ganeshkumar.

While briefing about his book he informed that he is staying is US for the last 25 years and worked with many companies and finally established Mihir Mobile Solutions. He narrated the inspiration behind the book writing and said that racism in US increased recent years particularly most of the Indian are losing valuable life. He dedicated the book to Koochibotla Srinivas who died last year in US because of racism. He hinted the student community to careful about these issues before choosing USA. He expressed that his book is a autobiography of every India who are residing in USA. He hoped that the future the unwanted incident may controlled by mutual understanding of each other.

The speakers appreciated the efforts of Jani Nemana who written his experiences both Telugu and English languages. They suggested the young Indians must equally give importance to the mother land by way of establishing enterprises here. GITAM management felicitated the writer.

The program was organised by GITAM School of Gandhian Studies under the coordination of In charge Director Dr.Rosetta Joseph.

Dated: 22-02-2018,<br>Visakhapatnam.

Press Relations Officer,<br>GITAM DEEMED TO BE UNIVERSITY.

## అమెరికాలో జాత్యహంకార వాదులతో బహుపరాక్

## వర్ణ వివక్షతపై తొలి తెలుగు పుస్తకావిష్కరణ

అమెరికాలో వర్ణ వివక్షత, తుపాకీ సంస్కృతి పెరుగుతున్న నేపథ్యంలో జాత్యహంకార వాదులతో అమెరికాలో కాలు పెట్టే యువతరం జాగ్రత్తగా ఉండాలని ప్రవాస భారతీయుడు, మిహిర్ మొబైల్స్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు జాని నేమాన విజ్ఞప్తి చేశారు. గత 25 సంవత్సరాలుగా అమెరికాలో నివాసం ఉంటున్న ఆయన ఇటీవలి సంఘటనలతో పాటు గత ఏడాది అమెరికా జాత్యహంకారుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన తెలుగుతేజం కూచిబొట్ల శ్రీనివాస్ దురాగతాన్ని దృష్టిలో ఉంచుకుని స్వయంగా రచించిన 'అమెరికాలో విదేశీయుడు' గ్రంధ ఆవిష్కరణ సభలో గురువారం తేది: 22-02-2018 న ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసి అమెరికాలో అడుగు పెట్టిన తనకు ఎదురైన సంఘటనలతో పుస్తక రచన చేసినట్లు ఆయన తెలిపారు. తన పుస్తకాన్ని కూచిబొట్ల శ్రీనివాస్‌కు అంకితం ఇచ్చిన నేమాని తీపి కలలకు రూపమిచ్చిన పుడమిగా నమ్మి ఆశల మూటలను మదిలో నింపి అమెరికాకు వెళ్ళిన కూచిబొట్ల శ్రీనివాస్ తెల్లవారి జాత్యహంకారం తూటాలకు నేలకొరిగాడని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ప్రభుత్వం వచ్చిన అనంతరం అమెరికాలో జాతి వివక్షత ఎంత తీవ్రంగా ఉందో ఆయన వివరించారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం, ఉద్యోగావకాశాల కోసం అమెరికాకు వచ్చే యువతరం వర్ణ వివక్షత పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. 'పుస్తకావిష్కరణ చేసిన గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ భారతీయులంటే అమెరికన్‌లకు ప్రత్యేక అభిమానమని అయితే ఇటీవల సంఘటనలు, హింసాత్మక చర్యలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు. గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి మాట్లాడుతూ అమెరికాలో వేలాది మంది గీతం విద్యార్థులు వివిధ సంస్థలలో పని చేస్తున్నారని, గానం పేరిట గీతం పూర్వ విద్యార్థి సంఘం అక్కడి కార్యకలాపాలు సమీక్షిస్తోందన్నారు. అమెరికాలో ఉన్నత స్థానాలలో ఉన్న భారతీయులు మాతృభూమి పట్ల పెట్టుబడుల రూపంలో అభిమానం చూపాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ (దక్షిణ) శాసనసభ సభ్యుడు వాసుపల్లి గణేష్‌కుమార్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ రోజెట్టా జోసఫ్ పుస్తక రచయిత నేమానిని అభినందించారు.

**తేది: 22-2-2018,** | **ఎన్.వి.నరసింహం**
**విశాఖపట్నం.** | **పత్రికా సంబంధాల అధికారి**